

## వైసీపీ నేతల చిల్లర రాజకీయం

విశాలాంధ్ర - ఆనందపురం: గొట్టిపల్లి పంచాయతీ వైసీపీ నాయకులు ఎలక్షన్ స్టంట్ కోసం ఏం చెయ్యాలో తెలియక, వాళ్ళ క్యాడర్‌ని బ్రతికించుకోవటం కోసం అవకతవకలకు పాల్పడుతున్నారు. పంచాయతీలో ఏ ఒక్క పని చెయ్యలేదని ప్రజలు ఎక్కడ అడుగుతారో అని భయపడి, పంచాయతీలో వైసీపీ బలంగా ఉందని చూపించటం కోసం అలాగే వైసీపీ శాసనసభ అభ్యర్థి అవంతి మెప్పు కోసం వాళ్ళ పాత క్యాడర్‌కి మళ్ళీ కొత్త కండువాలు వేసి "టీడీపీ, జనసేన" నుంచి వచ్చారని ప్రచారం చేసుకుంటున్నారు. దీనికి ఆ పంచాయతీ జనసేన నాయకులు తాడివాడ శివకృష్ణ (మండల ఉపాధ్యక్షులు), తాడివాడ ప్రశాంత్ (మండల బూత్ కన్వీనర్), జాన కృష్ణ (మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ), వార్డు మెంబర్లు స్పందిస్తూ జనసేన పార్టీకి చెందిన ఏ ఒక్క నాయకులు గాని, కార్యకర్తలు గాని వాళ్లలో లేరని తెలియజేస్తూ, గొట్టిపల్లి పంచాయతీ వైసీపీ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకుంటే మంచిదని హెచ్చరించారు.

# భీమిలి కూటమిలో జోరు

## వైసీపీలో సన్నగిల్లుతున్న క్యాడర్

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి మండలంలో వైసీపీ ఖాళీ అవుతుండడంతో అవంతికి బేజార్, టీడీపీలో జోరు పెరగడంతో గంటా హుషారుగా కనిపిస్తున్నారు. భీమిలి మండలంలో ఒక్కొక్కరుగా వైసీపీ నేతలు జారుకుంటున్నారు. భీమిలి నియోజకవర్గం భీమునిపట్నం మండలంలోని వైసీపీ రోజు రోజుకి ఖాళీ అవుతుంది. మండలంలో వైసిపి శ్రేణులంతా టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారు. వారం రోజుల క్రితం జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పుడు, పంచాయతీ సర్పంచులు, వైస్ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, వైసీపీకి మూకమ్మ రాజీనామాలు చేశారు. ఆ తరువాత ఉగాది రోజున భీమిలి మండలం ఎంపీపీ వాసిరాజుతోపాటు ఎంపీటీసీలు కొంతమంది పార్టీకి రాజీనామా చేశారు. గంట శ్రీనివాసరావు అన్నవరం నుండి ప్రారంభించిన ప్రచార సమయంలో అన్నవరం, నాగమయ్యపాలెం పంచాయతీల వైసీపీ నుండి చాలా మంది నాయకులు టిడిపి కండువా కప్పుకున్నారు. అదే రోజు మధ్యాహ్నం భారీ బహిరంగ సభ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యులు కార్ వెంకటాపూర్ ఆధ్వర్యంలో 9 పంచాయతీలకు చెందిన సర్పంచులు, వైస్ సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, వైసిపి కార్యకర్తలు సుమారు 1000 మందికి పైగా గాంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. చాలామంది తగరపువలస, భీమునిపట్నం, సంఘీవలస తదితర మున్సిపాలిటీ ప్రాంతంలో నుండి టిడిపిలో చేరారు. భీమునిపట్నం మండలంలో దళితులు ఎక్కువగా వైసీపీ వైపు ఉండేవారు. అయితే కొంతకాలం క్రితం వైసీపీ పార్టీని వీడిన దళిత నేత ఇప్పుడు భాగం గోపాలరావు బీఎస్పీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఇప్పుడు భాగం గోపాలరావు మండలంలోని దళితుల ఓట్లను చీల్చే ప్రమాదం ఉంది. ఈ చీలిన ఓట్లు వైసీపీకి నష్టంగాను, టీడీపీకి లాభం చేకూరుస్తాయి. మరికొంతమంది దళితులు జనసేన, టీడీపీలో ఉన్నారు. తెలుగుదేశం అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ నాటికి మున్సిపాలిటీ నుంచి పంచాయతీల నుండి ఎంతమంది వైసీపీ నాయకులు వలసలు ఉంటాయోనని వైసీపీ శ్రేణుల్లో గుబులు మొదలైంది.

వైసిపి నుండి నాయకులు టిడిపిలోకి వలసలు రావడంతో టీడీపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు.

## ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ శంకరరావు బలవన్మరణం

విశాలాంధ్ర - విశాఖ క్రైం: విశాఖలో ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ శంకరరావు బలవన్మరణం చెందారు. ద్వారక పీఎస్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలు... ఉదయం 5 గంటలకు డ్యూటీకి హాజరైన శంకరరావు 7 గంటల సమయంలో తనకు తానే గన్‌తో కాల్చుకున్నట్లు సిసి ఫుటేజి ద్వారా తెలుస్తోంది. ఎవరూ లేని సమయంలో ఎస్-ఎల్ఆర్ గన్ తో ఎలా షూట్ చేసుకోవాలో చెక్ చేసుకొని ఎస్ఎల్ఆర్ గన్ గుండెకు గురి పెట్టుకుని ముందుకు వంగి తుపాకీతో కాల్చుకున్న సెకండ్ల వ్యవధిలోనే ప్రాణాలు విడిచారు. గన్ శబ్దం విని హుటాహుటిన మిగతా కానిస్టేబుళ్లు లోపలకు వచ్చారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టామని కానిస్టేబుల్ శంకరరావు ఎందుకు ఆత్మహత్య చేసుకు న్నాడనే విషయాలపై ఆరా తీస్తున్నామని స్థానిక ఏసీపీ తెలిపారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ గన్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారని సమాచారం. కానిస్టేబుల్ శంకరరావుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని తండ్రి మాట్లాడుతూ తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నంత పిరికివాడు కాదని వాపోతున్నారు. తమతో బాగానే ఉన్నాడని ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు, గొడవలు లేవని పేర్కొన్నారు. ఇలా ఆత్మహత్య ఎందుకు చేసుకున్నాడో అర్థం కావడం లేదంటూ కన్నీటి పర్యంతం అవుతున్నారు.

## కార్మికులను ఇబ్బందులకు గురి చేయొద్దు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: కార్మికులను ఇబ్బందులకు గురిచేసే చర్యలు తీసుకోవద్దని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్ ప్రైవేటీకరణ క్రమంలో యువ ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ప్లాంట్లో విధుల్లో చేరితే భవిష్యత్ బాగుంటుందని ఆశతో ఎదురు చూసిన ఉద్యోగులు నేడు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. నూతన వేతన సవరణ చేయకపోవటంతో ఆర్థికంగా ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులకు ఇంటక్ గుర్తింపులో ఉన్న సమయంలోనే ఆర్థిక ప్రయోజనాలు దక్కాయన్నారు. కార్మిక సంక్షేమ విషయంలో గుర్తింపు యూనియన్ తీవ్రంగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, బీఎస్ రాజు, బీఎంకె.నాయక్, జి.ప్రభాకరరెడ్డి, కొవిరి అవతారం, కొమ్ము ప్రసాద్, పీవీ.రమణమూర్తి, డి.మోహన్, సీహెచ్.సుదర్శన్, గంగవరం గోపి, వి.కుమార్, ఆర్.జగదీష్కుమార్, బి.వరహాలబాబు, రాథోడ్ పాల్గొన్నారు.

## ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు: భయాందోళనలో గ్రామస్తులు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో మామిడిలోవ గ్రామ పంచాయతీలో విద్యుత్ వైర్లు ఇళ్లలపై వేలాడుతుండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ వైర్లు ఇళ్లపై వేలాడుతుండడంతో మేడ పైకి వెళ్ళేటప్పుడు పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని పలుసార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసినా పరిష్కరించలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన బలిరెడ్డి పెంటయ్య డోర్ నెంబర్ 2-63 ఇంటి మేడపై గత 2సంవత్సరాల నుంచి విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని ఎంత మొత్తుకున్నా విద్యుత్ అధికారులు కానీ లైన్ మ్యాన్ కానీ పట్టించుకోలేదన్నారు. ఎంత వారించినా వినకుండా ప్రతీరోజు పిల్లలు మేడపైకి వెళ్ళి ఆడుకుంటున్నారని, ఎక్కడ ఏం జరుగుతుందోనని ప్రతీ నిమిషం భయంగా ఉంటుందని వాపోయారు. సరాసరి విద్యుత్ వైర్లు వాటర్ ట్యాంక్‌పైన ఉండటం వలన గత 2సంవత్సరాల నుంచి ఆ వాటర్ ట్యాంక్‌ని క్లీన్ చెయ్యకుండా అలానే వాడాల్సి వస్తుందన్నారు. అధికారులు స్పందించి విద్యుత్ వైర్లను తొలగించి ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## టీడీపీ, జనసేనల పతనం మొదలైంది

### దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: తెలుగు వారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి బీజేపీతో జతకట్టిన రోజే టీడీపీ, జనసేనలకు పతనం మొదలైందని దక్షిణ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 33వ వార్డు అల్లిపురం నుండి పలు ప్రాంతాలలో ప్రచార కార్యక్రమం రెండో రోజు జోష్‌గా సాగింది. వెంకటేశ్వర స్వామి మెట్ట, ఎరుకల వీధి, గోవింద్ రోడ్డు, రామ మందిరం రోడ్డు, మూడు గుళ్ళు ఏరియా, బంగారమ్మ మెట్ట, కంతం వారి వీధి, బంగారం మెట్ట 2, బంగారం మెట్ట 3 డౌన్, అస్సాం గార్డెన్స్ కుమ్మర వీధి, తెలుగు వీధి అల్లిపురం మెయిన్ రోడ్డు వరకు వాసుపల్లి గణేష్ కుమార్ గడపగడపకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. పేదల పక్షాన ఉండే వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి విశాఖ ఎంపీ బొత్స ఝాన్సీని, తనని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ అన్ని కులాలు నేడు జగన్ వెంట ఉన్నారన్నారు. ఎందుకంటే ప్రజల గుండెల్లో ఉండే నేతగా ప్రజల ఆశలు తీరుస్తున్న ఒకే ఒక్క సీఎం జగనన్న అన్నారు. దక్షిణ పరిశీలకులు శ్రీ వాత్సవ్, వార్డు వైసిపి నేతలు పచ్చిరపల్లి రాము, రమేష్, మండల అధ్యక్షులు నీలకంఠం, బొడ్డేటి ప్రసాద్, శ్రీహరి రెడ్డి, బోర శ్రీనివాస్ రెడ్డి, బాను, కొడమంచిలి శీను, బ్రహ్మం, వలిసెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

విశాలాంధ్ర - పెందుర్తి: అటు కేంద్రంలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్లోనూ ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పెందుర్తి నియోజకవర్గం బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు స్పష్టం చేశారు. విశాఖ జిల్లా పెందుర్తిలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన కూటమి పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ సోదరుడు శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి కావాలన్న సంకల్పంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అభ్యర్థులను ప్రకటించి 24 రోజులు పూర్తి కావచ్చినా ఇంటింటా ప్రచారం చేపట్టకపోవ దానికి ముఖ్య కారణం మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆరోగ్య పరిస్థితులు, ఇతర కారణాలు కారణమని అన్నారు.

ఇకనైనా అధిష్టానం బండారు సత్యనారాయణ మూర్తికి సముచిత స్థానం కల్పిస్తూ, ప్రచారంలో ఆయన భాగస్వామి అయ్యేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో సాగుతున్న జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేడర్‌కు సూచించారు. అనకాపల్లి టీడీపీ నాయకుడు పీలా గోవింద సత్య నారాయణకు టికెట్ దక్కకపోయినా మరుసటి రోజే కొణతాల రామకృష్ణతో కలిసి ప్రచారం చేయడం చాలా ఆనందంగా ఉందని ఇది పొత్తు ధర్మమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రామునాయుడు, జీవీఎంసీ కార్పొరేటర్లు సేనాపతి వసంత శంకర్రావు, బల్ల శ్రీను మూడు పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సామాజిక అసమానతలు తొలగించేందుకు, బీసీల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని అంబేద్కర్ మెమోరీల్ సొసైటీ (ఎఎంసి) కమిటీ సభ్యులు కొనియాడారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా కోర్టు కూడలిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ అధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు, ప్రధాన కార్యదర్శి జెవి ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో అసమానతలు పెరిగిపోతున్న తరుణంలో సామాజిక చైతన్యం తీసుకువచ్చారన్నారు. మహిళల్లో విద్యా వ్యాప్తికి, లింగ వివక్షను నిర్మూలించేందుకు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జి.సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఇంటి గురుమూర్తి, కడితి సాధు, పి.రాంబాబు, బి.గౌతమ్ బాబు, అప్పలకొండ, అలమండ ప్రసాదు, కాంతారావు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మహాత్మా జ్యోతిరావు పూలేకి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున ఘనంగా నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగ్ హాలులో పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి. రామారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా 61వ వార్డు ప్రకాష్ నగర్ ఎన్నికల కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి సీపీఐ పశ్చిమ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు కే.సత్యాంజనేయ, గుడాల రాంబాబు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత రజియా బేగం, నూకరాజు, శ్రీనివాస్, సీపీఐ నుంచి కామేశ్వరరావు, నూకరాజు, కనకరాజు తదితరులుపాల్గొన్నారు. జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆయన చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు విద్యను నేర్పిన మహానుభావుడు అన్నారు.

విశాఖ సిటీ: దేశమనే దేహానికి వెనుకబడిన వర్గాలే ప్రాణం రక్త నాళాలు అని చెప్పిన మహాత్మా పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పాలన జరుగుతుందని విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక లాసన్స్ బే కాలనీలోని వైసీపీ ఎంపీ పార్టీ కార్యాలయంలో మహాత్మ పూలే జయంతి వేడుకలు జరిగాయి. పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక అనాచారాలు ఎక్కువగా వున్న కాలంలో పూలే సాంప్రదాయ సమాజపు పెడ ధోరణులను ఆయన నిరసించారన్నారు. రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎంపీ నియోజకవర్గం వర్గ పరిశీలకులు మళ్ళ విజయ్ ప్రసాద్, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, పేడాడ రమణి కుమారి, రవిరెడ్డి, రామన్న పాత్రుడు, ఆళ్ల శివగణేష్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో గంటా ఎన్నికల ప్రచారం



విశాలాంధ్ర - పద్మనాభం: భీమిలిలో ఎంత మెజారిటీ సాధించబోతున్నామనేది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ తీసుకువచ్చి ఆశీర్వదించాలని కోరారు. నియోజక వర్గంలోని పద్మనాభం మండలం అయినాడ, సత్యన్నారాయణ పురం, బొచ్చపేట, బి.ఆర్.తాళ్ళవలస, బుద్ధివలస, గెద్దపేట, కోరాడ, రేవిడి, వెంకటాపురం గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాటాడుతూ 2014లో భీమిలి ప్రజలు ఇచ్చిన 37 వేలకు పైగా మెజారిటీతో మంత్రి వర్గంలో కీలకమైన విద్యా శాఖను పొందా నని చెప్పారు. మంత్రిగా 2014 నుంచి 2019 వరకూ భీమిలి నియోజకవర్గానికి చేసిన అభి వృద్ధిని గుర్తు చేసుకుని అఖండ మెజారిటీ అందించాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు సైకిల్ గుర్తుకు వేయాలని విజ్ఞప్తి చేశారు. జనసేన, బీజేపీ నాయకులు మాట్లాడుతూ భీమిలిలో వైసీపీ ఓటమి ఖాయమైందని, రాజకీయ జీవితం ప్రసా దించిన గంటా చేతిలో ఓటమి కూడా అవంతికి గౌరవమేనన్నారు.

## దాడిలో గాయాల పాలైన విద్యార్థులను పరామర్శించిన ప్రజా సంఘాల నేతలు



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈవీఎంలను రద్దు చేయాలని, ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్న 'నవ జవాన్ భారత్ సభ' దిశ విద్యార్థి సంఘం విద్యార్థులపై పెద జాలారిపేటలో దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడిలో తీవ్రంగా గాయాలై చికిత్స పొందుతున్న వారిని గురువారం ఉదయం ప్రజా సంఘాల నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఈఎన్‌టీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అరుణ్ కుమార్‌తో కాసేపు ముచ్చటించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పౌరుల మీద దాడి ప్రజాస్వామ్యం మీద దాడిగా అభివర్ణించారు. ఒక పథకం ప్రకారమే దాడి చేసి విద్యార్థులను చంపాలని చూశారని, ముందు రోజు యాత్ర చేస్తుండగా జోగారావు బృందం వారిని హెచ్చరించారని గుర్తు చేశారు. ఎన్నికలపై అవగాహన కల్పించే హక్కు అందరికీ ఉందని, దాన్ని ఆపే హక్కు ఎవరికి లేదని స్పష్టం చేశారు. కేసు విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే దాడికి పాల్పడిన జోగారావు, కుటుంబ సభ్యులు, అతని అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దళిత విద్యార్థిని పూజపై దాడి చేసినందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా కట్టాలని పోలీసులు కోరారు. కేసు విషయంలో సీఐ శ్రీనివాసరావు నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. బాధితుల ఫిర్యాదు మేరకు సెక్షన్లు వేయకుండా, సీఐ కొట్లాట కింద కేసు కట్టాలని చూస్తున్నారని, పోలీసు ఉన్నత అధికారులు దృష్టి సారించి దర్యాప్తు చేయాలని వారంతా విజ్ఞప్తి చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో దళిత హక్కుల సమైక్య అధ్యక్షులు కొత్తపల్లి వెంకటరమణ, మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం రవి, పిఓడబ్ల్యు ఎం.లక్ష్మి, భారత నాస్తిక సమాజం జే.రవి, వై నూకరాజు, ఎస్ఆర్ వేమన, హెచ్ఆర్ఎఫ్ అనురాధ, సుధా, దిశా విద్యార్థి సంఘం పూజ, అవినాష్, భీమ్ సేన్ వార్ అధ్యక్షులు చిన్నారావు, బీఎస్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివి దుర్గారావు, బుద్ధిష్టి మాన్యువల్ ప్రొటెక్షన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఎం మల్లయ్య రాజు ఉన్నారు.

## 8వ వార్డులో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - సాగర్‌నగర్: జీవీఎంసీ 8వ వార్డ్ పరిధి 51వ సచివాలయం బింద్రానగర్, పుచ్చలపల్లి సుందరయ్య పార్క్, తారక రామ నగర్ ప్రాంతంలో వైసీపీ వార్డు అధ్యక్షులు గుడ్ల పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుమారు 400 ఇళ్లకు వెళ్లి జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో బొత్స ఝాన్సీకి, భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావులకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌చార్జి ఉప్పులూరి గోపి, వార్డు సచివాలయం కన్వీనర్లు మురళి కృష్ణ, రమణమూర్తి, ప్రసాద్, రమణ, జ్యోతి, దువ్వి వాసు, శ్రీనివాస్, చిల్లా శ్రీనివాస్ రెడ్డి, వైసీపీ నాయకులు చక్రపాణి, వేణు గోపాల్ రెడ్డి, బుజ్జి, అప్పల రమణ, శివరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న ప్రకాశం జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని ప్రకాశం జిల్లా కలెక్టర్ పోలా భాస్కర్‌రావు దంపతులు, తదితరులు దర్శించు కున్నారు. కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. తొలుత వీరు కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని, బేడా ప్రదక్షిణ చేసి తమ తమ గోత్ర నామాలతో స్వామివారికి సంకల్పం చేయించారు. పిదప వేద పండితుల ఆశీర్వ చనం పలికారు. ఈఓ ఆయనకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ గోపాలపట్నం 91వ వార్డు లక్ష్మీ నగర్‌లో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి, పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు పేడాడ రమణి కుమారి, 92వ వార్డు కార్పొరేటర్ బెహరా వెంకట స్వర్ణలత శివ దేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలతో కొంతసేపు ముచ్చటించి రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, విశాఖ ఎంపీ అభ్యర్థి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లే అప్పలస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో ఆనందపురం పంచాయతీ పరిధిలో గురువారం రెండు పూరిళ్లు అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను కొంతమేర అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. బమ్మిడి రామలక్ష్మి, సత్యవతి ఇళ్లు అగ్ని ప్రమాదానికి గురై వస్తువులన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. విషయం తెలుసుకున్న టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి 5 వేల రూపాయల నగదు, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు బాబు, మీసాల సత్యనారాయణ, జోగా.ముత్యాలరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న గంటా

విశాలాంధ్ర - సాగర్ నగర్: సాగర్ నగర్ ముస్లిం సంక్షేమ సంఘం మసీదులో గురువారం జరిగిన రంజాన్ వేడుకల్లో భీమిలి ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానికంగా ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. భీమిలి ఉమ్మడి అభ్యర్థిగా తనను, విశాఖ పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థిగా శ్రీభరత్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గంటా శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ వేడుకల్లో గంటా రవితేజ

విశాలాంధ్ర - మధురవాడ: 5వ వార్డు శివశక్తినగర్‌లోని మసీదులో గురువారం జరిగిన రంజాన్ వేడుకల్లో భీమిలి ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవితేజ ముస్లిం సోదరులకు స్వీట్లు అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గంటా శ్రీనివాసరావు మనమలు సహా వార్డులోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల పరిశీలకులు రామ్మోహన్ మిశ్రాకు స్వాగతం

విశాలాంధ్ర - గాజువాక: విశాఖ నగరానికి రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా గురువారం వచ్చారు. ఆయనకు అగనంపూడి వద్ద జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్ ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల కోడ్ అమల్లో జిల్లాలో చేపడుతున్న చర్యలను సాధారణ పరిశీలకులకు పోలీస్ కమిషనర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ మల్లికార్జున వివరించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని చెక్ పోస్టుల ద్వారా నిఘా సిబ్బంది అప్రమత్తంగా ఉంటున్నారని పరిశీలకులకు తెలిపారు.

విశాలాంధ్ర ▸ విశాఖపట్నం



శుక్రవారం 12, ఏప్రిల్, 2024

# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సమాజ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడుతూ, ఈ దేశానికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు అందరికీ ఆదర్శప్రాయమని, స్ఫూర్తిదాయకమని, చిరస్మరణీయమని జీవీఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ అన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా జీవీఎంసీ అధికారులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 11 ఏప్రిల్ 1827 మహారాష్ట్ర పూణా లో జన్మించారన్నారు. పూలే మహారాష్ట్రానికి చెందిన భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త మరియు రచయితని, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి అనేక రంగాలకు విస్తరించిందన్నారు. పూలే, అతని భార్య సావిత్రీబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకులని, పూలే తన మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో తాత్యాసాహెబ్ భిడే నివాసం భిడేవాడలో ప్రారంభించారన్నారు. అతను తన అనుచరులతో కలిసి సత్యశోధక్ సమాజ్ ని స్థాపించారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘంలో అన్ని మతాలు, కులాల వారు భాగస్వాములు కావచ్చునని పిలుపునిచ్చారన్నారు. మహారాష్ట్రలోని సాంఘిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు డాక్టర్ వై .శ్రీనివాస రావు, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజనీర్ పి.రవి కృష్ణ రాజు, సెక్రటరీ నల్లనయ్య, యుసిడి ప్రాజెక్ట్ అధికారులు డి.లక్ష్మి, బి.రమణమ్మ, డిపిఒ ఎం.వి.డి ఫణిరామ్, కార్య నిర్వాహక ఇంజనీర్ మోహన్ రావు, ఆఫీస్ ఇంచార్ పి.వి.సత్యనారాయణ, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఈపిడిసిఎల్‌లో

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి చీఫ్ జనరల్ మేనేజర్ బి రామచంద్రప్రసాద్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు.

మల్కాపురం: మహాత్మా జ్యోతిబా పూలే అట్టడుగు వర్గాల వారికి, మహిళలకు స్ఫూర్తి ప్రదాత అని నవజ్యోతి మహిళా సేవా సంఘం డైరెక్టర్ సిస్టర్ సంగీత

అన్నారు. స్థానిక మల్కాపురంలోని నవజ్యోతి మహిళా మండలి ఆవరణలో జ్యోతిబాపూలే జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవంలో సిస్టర్ సంగీత మాట్లాడుతూ భారతదేశంలో బాలికలకు మొట్టమొదటి పాఠశాలను నిర్మించినవాడు జ్యోతిబాపూలే అని అన్నారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళల విద్యకు, వారి అభివృద్ధికి జ్యోతిబాపూలే ఆయన భార్య సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు. సమావేశంలో మహిళా మండలి ఏనిమేటర్లు హేమలత, విజయ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అంతా జ్యోతిబాపూలేకు ఘనంగా నివాళులర్పించారు.

పీఎం పాలెం: ఎండాడ లా కాలేజీ రోడ్లో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, ప్రాంతీయ సమన్వయకర్త, శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి,వివిఎంఆర్డిఏ చైర్మన్ సనపల చంద్రమౌళి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి హాజరయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామన్న పాత్రుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గొల్ల బాబురావు మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జ్యోతిరావు గోవిందరావు పూలే జన్మించారని, థామస్ పైన్ రచించిన మానవ హక్కుల పుస్తకం ఆయనలో ఆలోచనలు ప్రభావితం చేసిందని, సమాజంలో

సగభాగమైన స్త్రీలు నిరక్షరాశులు అయితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుంది అని ప్రశ్నించి ముందుగా తన భార్య సావిత్రిబాయి ని పాఠశాలకు పంపి ఆదర్శవంతంగా నిలిచారని తెలిపారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల పాఠశాలలు స్వయంగా స్థాపించి వారిలో విద్యాభివృద్ధి కోసం కృషి చేశారని, 'బాల హత్య ప్రతిబంధ గృహ' కేంద్రాన్ని స్థాపించి వితంతు గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారని కొనియాడారు. నగర మేయర్ హరి వెంకట్ కుమారి మాట్లాడుతూ స్త్రీ పురుష లింగ వివక్ష కుల బానిసత్వాలపై అలుపెరుగని పోరాటం చేశారని సామాజిక రుగ్మతల్ని నిర్మూలించడానికి గులాంగిరి, పూణే సత్యశోధక సమాజక నివేదిక, తృతీయ రత్న, చత్రపతి శివాజీ వంటి రచనలు చేశారని పూలేని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు నడింపల్లి కృష్ణంరాజు, వంకాయలు మారుతిప్రసాద్, అల్లంపల్లి రాజబాబు, బోని శివరామకృష్ణ, యవశ్రీ, కృపా జ్యోతి, అప్పన్న, కోరికన మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: సామాజిక విప్లవాల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఏపీ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు పేర్కొన్నారు. పూలే 198వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వెంకట్రావు మీడియాతో మాట్లాడుతూ ఆకాలంలో సమాజంలోని అసమానతలు, అవిద్య, అజ్ఞానాలకు కుల వైషమ్యులు కారణమని, ముఖ్యంగా ఆనాటి సమాజంలో స్త్రీ వెనుకబాటు తనానికి, అణచివేతకు విద్యాజ్ఞానం లేకపోవడమే కారణమని భావించిన పూలే వారి అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు. అమెరికాకు చెందిన థామస్ పైన్ రచించిన ది రైట్స్ ఆఫ్ మాన్ గ్రంథంతో ప్రభావితుడైన జ్యోతిరావు పూలే బడుగు బలహీనవర్గాల బాలబాలికల కోసం ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించారని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు అక్షరచైతన్యం కల్పించిన జ్యోతిరావు పూలే కృషిని గుర్తించి1888లో ముంబైకి చెందిన సామాజిక సంస్కర్త రావు బహదూర్ విటల్ సహా మరికొందరు ప్రజలు మహాత్మ బిరుదును ఆయనకు ప్రధానం చేశారని వెల్లడించారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పూలే సాగించిన కృషిని 20వ శతాబ్దంలో అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకుని కొనసాగించారన్నారు. సమ సమాజం ఏర్పడాలంటే ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ స్వాతంత్రం లభించాలని పూలే విశ్వసించారని మూల వెంకటరావు స్పష్టం చేశారు. పూలే రచించిన గులాంగిరి, సేద్యగాడిపై చర్నాకోలా వంటి రచనలు ఇప్పటికీ ప్రభావం చూపుతున్నాయన్నారు. పూలే ప్రపంచ మానవ హక్కుల సిద్ధాంతకర్తల్లో ఒకరిగా నిలిచి ఉన్నారని వెల్లడించారు. పాలకులు ఆయన అడుగుజాడల్లో నడవడమే ఆయనకు మనం అందించే ఘన నివాళులని మూల వెంకటరావు పేర్కొన్నారు.

# నిత్యం ప్రజల మధ్య ఉండే ముత్తంశెట్టే కావాలి

విశాలాంధ్ర - పద్మనాభం: 23వ రోజు ప్రచారంలో బాగంగా బుధవారం భీమిలి ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పలు గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గెద్దపేట, కోరాడ, బిఆర్ తాళ్ళవలస, బుద్ది వలస, బొత్స పేటలలో దారిపొడుగునా ప్రజలకు అభివాదం చేసు కుంటూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అవంతి అభ్యర్థించారు. ప్రజలను మన గుర్తు ఏంటని అడగగా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా గడప దగ్గర కు వచ్చి పథకాలు అమలు చేసిన ఘనత ఒక్క జగన్కే దక్కుతుందని అని అన్నారు. గత ప్రభుత్వాలు పాలనకు వైసిపి ప్రభుత్వం లో జగనన్న అందించిన పాలనకు మద్య వ్యత్యాసం ప్రజలైన మీకే బాగా తెలుసునని, గత ప్రభుత్వాలు పాలన మాదిరిగా వైసిపి పాలనలో లంచాలు లేవు,దళారి వ్యవస్థ లేదు, ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్ధితి లేదు, నాయకులు పథకాలు అమలు కానీయకుండా అడ్డుకునే పరిస్దితి లేదు, అర్హత ఉంటె చాలు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్కడ కూర్చొని బటన్ నొక్కితే నేరుగా మీ ఖాతాల్లో కే డబ్బులు జమ అవుతున్నాయన్నారు. తొలి కోడి కూయక మునుపే మీ గడప దగ్గరకు వాలంటీర్లు వచ్చి తలుపు తట్టి చిరునవ్వుతో ఠంచన్‌గా పెన్షన్లుతో పాటు మీ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా మళ్ళీ జగనన్న వస్తేనే మీకు అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనతో పాటు మరింత సుపరిపాలన అందించడం జరుగుతుందన్నారు. లేదంటే గతంలో మాదిరిగా కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లంచాలు ఇవ్వడం ఇలా ప్రతీది నరకం చూడటమే కనుక మీకు అన్నం పెట్టె వారు కావాలో సున్నం పెట్టే వారు కావాలో మీకు మీరుగా ఆలోచించుకొని భీమిలీలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు.

# ఐఎఫ్ సి, క్లైమేట్ బాండ్స్ ఇనిషియేటివ్‌తో భాగస్వామ్యం చేసుకున్న ఎన్‌ఎస్ఈ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ ఈ) భారతీయ పరిశ్రమలోని వివిధ రంగాలపై దృష్టి సారించి ప్రత్యేకంగా రూపొందించిన తమ తొలి డీప్-డైవ్ వర్క్‌షాప్‌లను పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ కీలకమైన కార్యక్రమాలు రెండు రోజుల పాటు వేర్వేరు వేదికల్లో జరిగాయి. రోజంతా జరిగిన ఈ వర్క్‌షాప్‌లు 'డీప్ డైవ్ ఇన్ గ్రీన్, సోషల్ సస్టైనబిలిటీ (జీ ఎస్ ఎస్) బాండ్ల జారీ ప్రక్రియ' నేపథ్యంతో జరిగాయి. ఐఎఫ్సి రేజియో టెక్నికల్ అసిస్టెన్స్ సదుపాయం క్రింద హెచ్ ఎఫ్ డీ సీ, కింగ్‌డమ్ ఆఫ్ నెదర్లాండ్స్ స్పాన్సర్ చేసిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్, క్లైమేట్ బాండ్ ఇనిషియేటివ్ ఉమ్మడి ప్రయత్నం ఇది. ఈ కార్యక్రమం మన మార్కెట్‌లు, సమాజానికి స్థిరమైన భవిష్యత్తును రూపొందించడానికి జిఎస్ఎస్. బాండ్ల శక్తిని ప్రభావితం చేయడానికి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే లక్ష్యంతో వివిధ రంగాలకు చెందిన వాటాదా రులకు సంభాషణలో పాల్గొనడానికి, తమ అభిప్రాయాలను పంచుకోవడానికి వినూత్న ఆర్థిక విధానాలను అన్వేషించడానికి ఒక సమగ్ర వేదికను అందించింది.

# చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మే 10వ తేదీన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం జరగనుందని, సంబంధిత ఏర్పాట్లు పక డ్బందీగా చేయాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించే స్లాట్ల ప్రకారం దర్శనాలకు అనుమతించాలని, ఇతర కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. 10వ తేదీ ఉదయం 3.30 నుంచి 4.30 గంటల వరకు (గంటపాటు) మాత్రమే అనువంశిక ధర్మకర్త, తితిదే నుంచి పట్టువస్త్రాలు సమర్పించే వారికి, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు, దాతలకు అంతరాలయ దర్శనాలు ఉంటాయని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ డా. ఎ.రవిశంకర్, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కె. చంద్రమోహన్, ఈవో శ్రీనివాసమూర్తి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, డీఆర్వో కె. మోహన్ కుమార్ ఇతర అధికారులతో కలిసి స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో బుధవారం సాయంత్రం చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వ యంతో వ్యవహరించి చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి దర్శనాలు ఉంటాయని, పొలిటికల్ ప్రొటోకాల్ ఉండబోదని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా కొండ దిగువ నుంచి పైకి తరలించేందుకు.. దర్శనం అయిపోయిన తర్వాత కొండ దిగువన దించేందుకు అనువుగా తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని, ఎక్కడికక్కడ క్యూలైన్లలో విరివిగా తాగునీటి కేంద్రాలను, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాల అధికారులను

కలెక్టర్ ఆదేశించారు. గతం కంటే రెట్టింపు సంఖ్యలో వైద్య శిబిరాలను పెట్టాలన్నారు. మరుగుదొడ్లు ఇతర వసతులు సమకూర్చాలని చెప్పారు. విభిన్న ప్రతిభావంతులకు ఆ రోజు సాయంత్రం 4.00 నుంచి 5.00 గంటలకు దర్శనం కోసం స్లాట్ ఇవ్వాలని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వాహనాల రద్దీని గణనీయంగా తగ్గించేందుకు పాసులను మంజూరు చేయాలని, ప్రయివేటు వాహనాలను కొండపైకి అనుమతించ రాదని స్పష్టం చేశారు. పరిశుభ్రతా చర్యలు పక్కాగా చేపట్టాలన్నారు. ఎక్కడిక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్ని విభాగాల అధికారులు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించాలని పేర్కొన్నారు. పూర్తి పర్యవేక్షణ చేసి ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో దేవాదాయ, పోలీసు, విద్యుత్, వైద్య, రవాణా, ఆర్టీసీ, రెవెన్యూ తదితర విభాగాల ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో 86 దొంగతనాలు రూ.70,66,680 లక్షల సొత్తు చోరీ

విశాలాంధ్ర - విశాఖ క్రైం: విశాఖ నగరంలో మార్చి నెలలో దొంగతనాలకు సంబంధించి రూ.37,77,950 లక్షల చోరీ సొత్తు రికవరీ చేసుకున్నట్టు క్రైమ్ డీసీపీ వెంకటరత్నం తెలిపారు. పోలీస్ కమిషనరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీటి వివరాలను ఆమె వెల్లడించారు. మార్చి నెలలో కమిషనరేట్ పరిధిలో 86 చోరీ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఈ చోరీల్లో రూ.70,66,680ల సొత్తు చోరికి గురైందని, వాటిలో 57 కేసులను ఛేదించి రూ.37,77,950ల సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. 450 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 99 గ్రాముల వెండి వస్తువులు, 18 మోటార్ సైకిల్స్, రూ.11,34,000 నగదు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయని ఆమె వివరించారు. స్వాధీనం చేసుకున్నవన్నీ మార్చి నెలలో చోరీకి గురైనవని, వీటిలో రూ.కోటి 12 లక్షల 20 వేలు విలువ చేసే 748 మొబైల్ ఫోన్లు ఉన్నట్టు తెలియజేశారు. ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాల్లోగట్టి నిఘా పెట్టామని, క్రైమ్ షీట్ హోల్డర్స్ 748 మందిని బైండోవర్ చేశామన్నారు. ఈ సమావేశంలో సీసీఎస్ ఏసీపీ వెంకట్రావు, ట్రాఫిక్ ఏడీసీపీ ఆర్.శ్రీనివాసరావు, జోన్-2 ట్రాఫిక్ ఏసీపీ రాజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా బుధవారం విశాఖపట్టణం జిల్లాలో పర్యటించారు. రాజమండ్రి నుంచి రోడ్డు మార్గం ద్వారా జిల్లాకు చేరుకున్న ఆయన్ని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్ అగనంపూడి వద్ద కలిసి సాదర స్వాగతం పలికారు. అనంతరం పరిశీలకులు అగనంపూడి వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ అధికారులు చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. అక్కడ నుంచి గాజువాక ఆర్.వో. కార్యాలయానికి చేరుకొని అక్కడ పరిస్థితిని గమనించారు. కంట్రోల్ రూంను పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తనిఖీ కేంద్రం, గాజువాక పరిధిలో తీసుకున్న చర్యలు, అధికారుల నియామకం గురించి జిల్లా కలెక్టర్ పరిశీలకులకు వివరించారు. అనంతరం పరిశీలకులు జిల్లా కలెక్టరేట్‌కు చేరుకోగా అక్కడ ఆయనకు జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ క్రమంలో పరిశీలకులు కలెక్టరేట్ కాంప్లెక్సులో ఏర్పాటు చేసిన వివిధ కంట్రోల్ రూమ్‌లను, అనుమతి జారీ కేంద్రాలను తనిఖీ చేశారు. సింగిల్ విండో డెస్కు, మీడియా మానటరింగ్ సెంటర్, సోషల్ మీడియా సెంటర్, 24ఐ7

కంట్రోల్ రూమ్, ఎంసీఎంసీ, ఎక్స్‌పెండీచర్ తదితర కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల్లో అధికారులు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. పలు అంశాలపై జిల్లా కలెక్టర్ పరిశీలకులకు క్షుణ్ణంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ర్యాండమైజేషన్, ఫిర్యాదుల నమోదు, తీసుకున్న చర్యలు ఇతర అంశాల గురించి చెప్పారు. జిల్లాలో చేపడుతున్న చర్యలపై సాధారణ పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంసీసీ జిల్లా నోడల్ అధికారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, కమాండ్ కంట్రోల్ రూం నోడల్ అధికారి, ఇతర నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## పెందుర్తిలో ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి: స్థానిక ముస్తఫా మసీదులో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు నమాజులో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు ఆంధ్రప్రదేశ్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ షఫీ వుల్లా, మసీదు ప్రెసిడెంట్ షేక్ రహిమాన్, మహమ్మద్ హుస్సేన్ రిస్వి, షేక్ కరిముల్లా, షేక్ ఇబ్రహీం, పులగవానిపాలెం మజీద్ ప్రెసిడెంట్ షేక్ సాహుల్, షేక్ గంగాధర్ షేక్ హుస్సేన్ షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు ముత్తంశెట్టి నివాళి



విశాలాంధ్ర - కొమ్మది: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి భీమిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. 7వ వార్డు పరిధిలోగల కారు షెడ్ జంక్షన్‌లో జ్యోతీరావ్ ఫులే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ కుమార్, ముత్తంశెట్టి మహేష్, నగరాల కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, జీవీఎంసి 5, 6, 7,8 వార్డుల వైస్సార్సీపీ అధ్యక్షులు పోతిన హనుమంతురావు, బొట్ట అప్పలరాజు, గుడ్ల పోలిరెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోరాడ నాగభూషణంపై సస్పెన్షన్ ఎత్తివేత



విశాలాంధ్ర - ఆనందపురం: మాజీ భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణ్ రావు తెలుగుదేశం పార్టీ సస్పెన్షన్ ఎత్తివేసింది. అప్పట్లో పార్టీ నియమ నిబంధనలు ఉల్లంగించారని అప్పట్లో టిడిపి అధిష్టానం సస్పెండ్ చేసింది. మరల గురువారం తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త గండి బాబ్జీ నాగభూషణంపై సస్పెన్షన్ ఎత్తివేసినట్లు తెలిపారు.

## 'సాల్వ్ ఫర్ టుమారో' సీజన్ 3ని ప్రారంభించిన సామ్ సంగ్

విశాలాంధ్ర- విశాఖసిటీ: భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్ సంగ్,ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఐఐటీ ఢిల్లీ, ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, భారతదేశంలో ఐక్యరాజ్యసమితి కార్యాలయం వ్యూహాత్మక సహకారంతో తన ఫ్లాగ్‌షిప్ సీఎస్ఆర్ కార్యక్రమం- 'సాల్వ్ ఫర్ టుమారో' మూడో ఎడిషన్‌ను ప్రకటించింది. సాల్వ్ ఫర్ టుమారోతో, సామ్‌సంగ్ దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలు, సమస్యలను పరిష్కరించే సంస్కృతిని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. సాల్వ్ ఫర్ టుమారో 2024ని సామ్ సంగ్సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్ జేబీపార్క్, డా. సందీప్ ఛటర్జీ,ఎలక్ట్రానిక్స్ %డ% ఐ టీ మంత్రిత్వ శాఖసీనియర్ డైరెక్టర్, సైంటిస్ట్ జీ భారతదేశంలోని ఐక్యరాజ్యసమితి రెసిడెంట్ కోఆర్డినేటర్ షోంబీ ఇతర ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు.

## ఇసేవా, హెూటల్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ పోఖారాతో ఫోన్ పే భాగస్వామ్యం

విశాలాంధ్ర -విశాఖపట్నం: ఏప్రిల్ 14 వరకు తేదీలలో జరగనున్న ఫెవా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఫోన్ పే నెట్‌వర్క్‌లో యుపిఐ ని ప్రాచుర్యంలోకి తీసుకురావడం కోసం ఇసేవా, హెూటల్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ పోఖారాలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఫోన్ పే వెల్లడించి ంది. ఈ కొత్త సంవత్సర వేడుకలు నేపాల్ పౌరుల మధ్య మాత్రమే కాక ఆ దేశాన్ని సందర్శించి, అక్కడి పండుగలను ఆస్వాదించే భారతీయ పర్యాట కులలో కూడా బాగా ప్రాచుర్యం పొందాయి. ఇక్కడ ఏర్పాటు చేసే ఫుడ్ స్టాల్స్‌లో సంప్రదాయ నేపాలీ వంటకాలతో పాటు అంతర్జాతీయ వంటకా లను కూడా అందిస్తారు. దాంతోపాటు ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృ తిక ప్రదర్శనలలో సాంప్రదాయిక నేపాలీ నృత్యాలు, సంగీతం కళా ప్రదర్శనలు ఉంటాయి. ఈ గొప్ప ఈవెంట్. నేపాల్ సంస్కృతి గురించి, స్థానిక వంటకాల గురించి తెలుసుకోవడానికి, ఆస్వాదించడానికి మహదవకాశాన్ని అందిస్తుంది.

## సంక్షేమ ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి విశేషంగా పాటు పడుతున్న తామ వైసిపి ప్రభుత్వానికి మరో మారు ప్రజలు అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ కోరారు. 20వ వార్డ్‌లో మేము సిద్ధం మా బూతు సిద్ధం కార్యక్రమం గంటలకు రజకవీధి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ఎంపీగా పనిచేసిన ఐదేళ్ల కాలంలో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. ఎమ్మెల్యేగా ఒకసారి గెలిపించే అవకాశం ఇస్తే ప్రజలకు మరింత సేవ చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలుగా సమగ్ర అభివృద్ధి పరుస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.